క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

పగిడ్యాల: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సహకరించాలాలని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్ సీఐ విజయ్‌భాస్కర్ కోరారు. ఓటర్లను భయపెట్టడం, రిగ్గింగ్‌లకు పాల్పడడం, అల్లర్లు, ఘర్షణలను ప్రేరేపించడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని నెహ్రూనగర్, పాత, కొత్త ముచ్చుమర్రి, పగిడ్యాల, పడమర ప్రాతకోట గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ ఫోర్స్‌తో కవాతు(రూట్‌మార్చ్) చేపట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లో సీఐ గ్రామసభలు ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు జయశేఖర్, నాగార్జున, జగన్‌మోహన్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రవర్తనలో మార్పు రావాలి

కొత్తపల్లి: గ్రామాల్లో ఉన్న రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు రావాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని ఎస్‌ఐ హరిప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండల స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం పలువురుపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచారు.

నవరత్నాలతో ప్రతి ఇంట్లో సంతోషం



పార్టీలో చేరినవారితో గుండ్రెడ్డి రాఘవరెడ్డి

వెలుగోడు: రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషాలు నింపేందుకు నవరత్నాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. శనివారం పట్టణానికి చెందిన ఫరూక్, వెంకటేశ్వర్లు మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రాఘవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు దగ్గర పడేకొద్ది మండలంలో తెలుగుదేశం పార్టీకి దెబ్బ మీద దెబ్బ పడుతోందన్నారు. బుడ్డా రాజశేఖరరెడ్డి తీరుతో విసుగు చెందిన టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ గూటికి వస్తున్నారని చెప్పారు. నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చేందాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు.

‘టీడీపీ నేత వల్ల ప్రాణహాని ఉంది’



మాట్లాడుతున్న నాయకులు బుడ్డారెడ్డిగారి పెద్దిరెడ్డి, జమాల్‌రెడ్డి

మహానంది: సీతారామాపురం గ్రామానికి చెందిన టీడీపీ మండల ముఖ్యనేత, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని తండ్రి బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి వల్ల తమకు ప్రాణహాని ఉందని వైఎస్సార్‌సీపీ నేత, ఆయన సమీప బంధువు బుడ్డారెడ్డిగారి పెద్దిరెడ్డి తెలిపారు. గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పెద్దిరెడ్డి గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇంటికి రూ. 25వేలు వసూలు చేశారన్నారు. చేయలేదని గ్రామదేవత పెద్దమ్మ తల్లిమీద ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. నేనే మా అక్క స్థలం కోసం స్వయంగా ఇచ్చానని చెప్పారు. గ్రామానికి చెందిన జమాల్‌రెడ్డి 15ఏళ్ల నీ వెంట ఉంటే మంచి వాడు అయ్యాడు, అదే వైఎస్సార్‌సీపీలో చేరితే దుర్మార్గుడయ్యాడా అని ప్రశ్నించారు. గ్రామంలో శ్రీనివాసరెడ్డి చేయని అరాచకం లేదని, ఆలయ నిర్మాణం పేరిట 1600 ఎకరాలు ఉంటే ఎకరాకు రూ. 6వేలు వసూలు చేశారన్నారు. ఆలయ నిర్మాణం కోసం వసూలు చేసిన డబ్బులు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. అకౌంట్‌లో ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరెడ్డి ఫ్యాక్టరీ నిర్మాణంలో నా ఎనిమిది సెంట్ల స్థలాన్ని ఆక్రమించారన్నారు. మా గ్రామస్తులను ప్రశాంతంగా నిద్రపోనివ్వండని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వెంకటరెడ్డి, వీరమల్లయ్య, శేఖర్, పసుపులేటి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంయుక్త పంచాలకులు డాక్టర్ సి.కృష్ణ శనివారం శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలని, కళాశాల ‘న్యాక్’ అక్రిడిటేషన్ పొందేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం పద్మ, సిబ్బంది ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా

పాములపాడు: మండలంలోని గ్రామ వలంటీర్ల స్వచ్ఛంద రాజీనామాలు కొనసాగుతున్నాయి. శనివారం వేంపెంట గ్రామంలో వలంటీర్లు హుసేనయ్య, ఈశ్వర్‌నాయక్, కేవీ కొండారెడ్డి, వెంకరమణ, సరస్వతి తమ రాజీనామా పత్రాలు గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి తిప్పన్నకు అందజేశారు.

జూపాడుబంగ్లా: మండలంలోని జూపాడుబంగ్లా, భాస్కరాపురం గ్రామాలకు చెందిన 16 మంది వలంటీర్లు వారి విధులకు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ నూర్జహాన్ తెలిపారు.

చంద్రబాబు పింఛన్ ఇస్తాడన్న నమ్మకం లేదు



ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా ఇంటికి పింఛన్‌ను పంపిస్తున్నాడు. చంద్రబాబు హయాంలో ఎక్కడో సచివాలయాలు, ఆలయాల వద్ద పింఛన్ తీసుకునేందుకు గంటల తరబడి ఎదురుచూసేవాళ్లం. మేనిఫెస్టోలో రూ.3,500 ఇస్తానని చెప్పడం సంతోషంగా ఉంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పింఛన్ ఇస్తాడన్న నమ్మకం లేదు. వచ్చే ఎన్నికల్లో తన ఇంటికి పింఛన్ తెచ్చిచ్చే జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ ఓటేస్తాను.

– పక్కీరమ్మ, ఆత్మకూరు

మహిళలకు ఎంతగానో ఊరటనిచ్చిన మేనిఫెస్టో



ముఖ్యమంత్రి విడుదల చేసిన మేనిఫెస్టోలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ అందజేసే పథకం చాలా ఉపయోగకరంగా ఉంది. రూ.3 లక్షల వరకు రుణం తీసుకునే వారికి ఉపయోగం. చంద్రబాబు నాయుడు పసుపు కుంకుమ పేరుతో ఎన్నికల సమయంలో రూ.10 వేలు వేసి చేతులు దులుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో మహిళకు ఎంతగానో ఊరటనిచ్చేదిగా ఉంది. ప్రతియేటా సున్నా వడ్డీ అందించే జగనన్నకే నా ఓటు వేస్తా.

– శారదాబాయి, ఆత్మకూరు

జగనన్నపై నమ్మకం ఉంది



పొదుపు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద రుణం రూ.3 లక్షలకు పెంచిన సీఎం వైఎస్ జగనన్న చరిత్రలో నిలిచారు. జగనన్నపై మాకు ఎంతో నమ్మకం ఉంది. ఆయన చెప్పాడంటే చేస్తారు. వడ్డీలేని రుణం తీసుకుని వ్యాపారంలో రాణించి ఆర్థికంగా ఎదుగుతాం. జగనన్న ఒంటరి మహిళా పింఛన్ ఇస్తున్నాడు. జగనన్న కాలనీలో ఇంటి స్థలంతో పాటు బిల్డింగ్ ఇచ్చారు.

– నూర్జహాన్, నందికొట్కూరు

జనం మెచ్చిన జగనన్న మేనిఫెస్టో



ఆత్మకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగకరంగా ఉందని హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు నాయుడిలా సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజలను మోసగించేవారు కాదని, సీఎం జగనన్న గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేశారని, చెప్పారంటే చేసి చూపుతారని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయనపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఈ ఎన్నికల్లో మరలా సీఎంగా గెలిపించుకుంటామని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

జగనన్న మేనిఫెస్టోను నమ్ముతున్నాం



మా గ్రూపునకు గతంలో డ్వాక్రా రుణం రూ.5లక్షలు మాఫీ అయ్యింది. ఇప్పుడు రూ.10లక్షలు తీసుకున్నాం. గ్రూపులో 12 మంది ఉన్నాము. సున్నా వడ్డీ కూడా వర్తిస్తుంది. నేను ప్రస్తుతం వితంతు పింఛన్ రూ.3వేలు తీసుకుంటున్నాను. మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ఇక నుంచి రూ.3,500 తీసుకుంటాను. ఇంటిస్థలం వచ్చింది. ఈబీసీ నేస్తంకు ఈ సంవత్సరంతో అర్హత పొందుతాను. వైఎస్సార్ చేయూత కూడా తీసుకుంటున్నాను. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినాడంటే చేస్తాడనే నమ్మకం కలిగించాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను పూర్తిగా నమ్ముతున్నాం.

–సరస్వతమ్మ, పాములపాడు

మాట ఇచ్చాడంటే.. నెరవేరుస్తాడు



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమ్మ ఒడి పథకం కింద ప్రతి సంవత్సరం ఇస్తున్న రూ.15వేలను రూ.2 వేలు పెంచి రూ.17వేలు ఇస్తానని ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. నేను, నా భర్త రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. మాకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద పాప స్కూల్‌కు వెళ్తుంది. గత ఎన్నికల్లో నవరత్నాల పథకంలో భాగంగా విద్యార్థులను బడికి పంపిస్తే తల్లుల ఖాతాలో రూ.15వేలు వేస్తానని హామీ ఇచ్చాడు. గెలిచిన తరువాత చెప్పిన విధంగానే అమ్మ ఒడి పథకాన్ని అందించారు. సీఎం జగన్ మాట ఇచ్చాడంటే నెరవేరుస్తారని నమ్మకం మాకుంది.

–జిడ్డా నిరోష, శ్రీశైలం

చంద్రబాబు మాటలు నమ్మం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాపులకు కాపు నేస్తం పథకం రూ.60 వేల నుంచి రూ.1.20 లక్షలకు పెంచడం సంతోషంగా ఉంది. ఎన్నడూ ఊహించనివిధంగా కాపులకు అందించడం సంతోషంగా ఉంది. గతంలో చంద్రబాబునాయుడు ఒక్క రూపాయి కూడా కాపులకు అందించలేదు. చంద్రబాబునాయుడి మాటలను నమ్మి మోసపోయే స్థితిలో మేం లేము.

– రామలక్ష్మి, ఆత్మకూరు

ప్రమాద బీమా పథకం వరం



లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న మాకు ఎన్నికల మేనిఫెస్టోలో రూ. 10 లక్షలు ప్రమాద బీమా ప్రకటించడం హర్షించదగ్గ విషయం. రేయింబవళ్లు లారీని నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. వాహనమిత్ర పథకం మాకు కూడా వర్తింపజేయడం మా కుటుంబాలకు ఎంతో ఆసరా. గత ప్రభుత్వాలు లారీ డ్రైవర్లను పట్టించుకున్న పాపాన పోలేదు.

– తలారి వెంకటరమణ డ్రైవర్, జూపాడుబంగ్లా

పొదుపు మహిళలను మోసం చేసిన చంద్రబాబు

- ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- టీడీపీ హయాంలో లంచాలకు కేరాఫ్ జన్మభూమి కమిటీలు
- జగనన్న పాలనలో పైసా లంచం లేకుండా సంక్షేమ పథకాలు



రాజావీధిలో ప్రచారం చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు: పొదుపు రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు నాయుడు మోసం చేశారని శాప్ రాష్ట్ర చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గుర్తు చేశారు. శనివారం పట్టణంలోని రాజావీధిలో 17, 20, 27, 28 వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగనన్న ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశారని ప్రజలకు వివరించారు. మళ్లీ జగనన్న సీఎం కావాలని ఆశీర్వాదించాలని కోరారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు వైఎస్సార్ సున్న వడ్డీ కింద రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న మళ్లీ సీఎం అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విదేశీ విద్యకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామన్నారు.

➡ రైతులకు రైతు భరోసా కింద ప్రతి ఏడాది రూ.16 వేలు ఇచ్చేందుకు జగనన్న సిద్ధమన్నారు.

మహిళలకు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తానని మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో బాబు వస్తే జాబు వస్తుందని యువతను చంద్రబాబు నేట్టట ముంచేశారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 3 వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఆశీర్వాదించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూరు, కౌన్సిలర్లు రాధిక, హమీద్, చాంద్‌బాషా, చిన్నరాజు, సురేష్, నాయబ్, రవూఫ్, అశోక్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, నాయకులు జబ్బార్, రామకృష్ణ, శ్రీకాంత్, ఆర్ట్ శ్రీను, కుర్వ శ్రీను, బత్రెగౌడ్ల బాబు, రఫి, లడ్డూ, కాంతారెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

నందికొట్కూరు: ఎన్నికల మేనిఫెస్టోకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతునట్లు శాప్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సమక్షంలో వాల్మీకి నగర్‌కు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, 4వ వార్డు మాజీ కౌన్సిలరు సువర్ణమ్మ, భర్త వెంకటేశ్వర్లు, బోయ మద్దిలేటి, సుబ్బారాయుడు, శివ, 24వ వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్, సత్తార్, రఫి, షమీవుల్లా, అలీ వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ సిద్ధార్థరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కౌన్సిలరు జయమ్మ, నాయబ్, నాయకులు జగన్ రఫి, బోయ శేఖర్, నారాయణ, బత్రెగౌడ్ల బాబు, మధు, లింగస్వామి, లడ్డూ, జావెల్, బాబు, బొట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన 4వ వార్డు మాజీ కౌన్సిలరు సువర్ణమ్మ, టీడీపీ నాయకులు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన షేక్ అబ్దుల్

ఊపందుకున్న ప్రచారాలు

పగిడ్యాల: గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్నాయి. శనివారం డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి స్థానిక బరక కాలనీ, కుంటవీధి, కోట వీధి ఏరియాలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన వెంట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, నాయకులు భూషిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, నీలకంఠేశ్వరరెడ్డి, వార్డు మెంబర్ సాంబ విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే పడమర ప్రాతకోట గ్రామంలో సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో రెండవ రోజు తెలుగుపేట, సంతమార్కెట్ ఏరియా, ట్యాంక్ ఏరియాలలో ఇంటింటి ప్రచారం చేపట్టి జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు.



పగిడ్యాలలో ప్రచారం చేస్తున్న డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి

శిల్పాను భారీ మెజార్టీతో గెలిపించాలి



ఇందిరానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా మాన్వితారెడ్డి



ఎమ్మెల్యే సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి 11వ వార్డులో ప్రచారం చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి ప్రజలను కోరారు. పట్టణంలోని 11వ వార్డులో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణం అభివృద్ధి జరిగిందంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనేనన్నారు. ఎన్నికల్లో తన భర్త శిల్పా చక్రపాణిరెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ నాయకులు వరాల మాలిక్, వార్డు కౌన్సిలర్ షఫీఉల్లా, మారుమోతుల విజయ్, లాలు, స్టార్ టీం సభ్యులు, శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి భాగ్యలక్ష్మికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

● వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోడలు, శిల్పా కార్తీక్‌రెడ్డి సతీమణి శిల్పా మాన్వితారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన 17, 18 వార్డుల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు విజయ్‌చౌదరి, మారుబోతుల విజయ్, జయకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సత్యరాజు, చంద్ర, ఆంజనేయులు, రమణ, మేరమ్మ, దర్గమ్మ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెలుగోడులో ఇంటింటా ప్రచారం చేస్తున్న శ్వేతారెడ్డి

వెలుగోడు: శిల్పా చక్రపాణిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కూతురు శ్వేతారెడి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని అమ్మవారిశాల, మదార్‌ఖాన్ పేట, బందెల వీధిలో ఆమె ఇంటించి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, జయపాల్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్ రెడ్డి, నసిరుల్లాఖాన్, బళ్లాని వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ చాంద్‌బాషా, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో వంద కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న ముస్లిం యువకులు

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భారీగా చేరికలు జరిగాయి. వంద కుటుంబాలకు చెందిన సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలో వివిధ కాలనీలకు చెందిన ముస్లిం యువకులు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో చేరారు. అలాగే మండలంలోని ముష్టపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అట్టి నరేష్, అశోక్‌నాయక్‌తో పాటు 80 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. అదేవిధంగా పట్టణంలోని గొల్లపేటలో పువ్వాడి భాస్కర్, రజక సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం టీడీపీకి చెందిన 50 రజక కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి శిల్పా కార్తీక్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు వెన్న భోగిరెడ్డి, మారుబోతుల స్వామి, రమేష్, ఫజులాల అంగటి కలిముల్లా, సయ్యద్‌అహ్మద్, మోమిన్‌ముస్తఫా, రవినాయక్, సుబ్బారెడ్డి, జనార్దన్, వెంకటనారాయణ, శివకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన ముష్టపల్లికి చెందిన కుటుంబాలు



పార్టీలో చేరిన గొల్లపేట వాసులతో కార్తీక్‌రెడ్డి

జగన్‌కు ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలకు వణుకు

- చంద్రబాబు మాటలను నమ్మొద్దు
- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్
- దామగట్లలో ఇంటింటి ప్రచారం



దామగట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్

నందికొట్కూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి కూటమి నేతలకు వణుకు పుడుతోందని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మండలంలోని దామగట్ల గ్రామంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, సచివాలయాలు నిర్మించడం జరిగిందన్నారు. నాడు- నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. నిన్నటి వరకు వలంటీర్లను తిట్టిన చంద్రబాబు ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని నమ్మించి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. పొరపాటున ఆయన అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీల అరాచకాలు మళ్లీ మొదలవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు రవియాదవ్, ఉప సర్పంచు ఏసురత్నం, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, కేశవరెడ్డి, రంగముని, ఏసన్న, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దు



వెంగళరెడ్డిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



ఎమ్మెల్యే శిల్పా, బుడ్డా శేషారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న భూమా మల్లికార్జునరెడ్డి

- శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం

మహానంది: అధికారమే లక్ష్యంగా బూటకపు మాటలు, వెన్నుపోటు రాజకీయాలతో మోసగాళ్లు ఓట్ల కోసం వస్తున్నారని, వారి మాటలను అస్సలు నమ్మొద్దని, దుర్మార్గులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం బి.కోడూరు, వెంగళరెడ్డిపేట, కడమలకాల్వ, ఈర్నపాడు, మణికంఠాపురం, సోమయాజులపల్లె, సింగవరం, ఎరుకలకాలనీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం కొనసాగుతూ పేదలు సంతోషంగా, సగర్వంగా బతకాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ప్రజలు సంతోషంగా ఉండటాన్ని చూసి ప్రతిపక్ష పార్టీలో ఓర్వలేక పోతున్నారన్నారు. దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూస్తుంటే ప్రతిపక్షాలు గుంటనక్కల రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలి

రాష్ట్రంలో మరో సారి సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి తెలిపారు. మాయ మాటల మరాఠీ చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరిగితే పచ్చనేతలకు కళ్లుండి కనిపించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గనేత శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ ముడిమెల పుల్లారెడ్డి, సర్పంచులు పల్లె నాగమణి, జయలక్ష్మీ, ఎంపీటీసీ రామయ్య, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పల్లె సోమశేఖర్‌రెడ్డి, రాగాల బాబులు, బి.కోడూరు శివారెడ్డి, ఆదిలక్ష్మీరెడ్డి, బాలీశ్వరరెడ్డి, పల్లె మహేంద్రారెడ్డి, పిట్టం పెద్ద రామసుబ్బారెడ్డి, యర్రం గోపాల్‌రెడ్డి, చక్రపాణి, లింగాల సుబ్బయ్య, బూరుగయ్య, మైనార్టీ నేత మహబూబ్‌బాషా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి
- డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డితో కలిసి విస్తృత ప్రచారం
- జలకనూరులో మద్దతు తెలిపిన ముస్లింలు




కడుమూరులో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి , డాక్టర్ మల్లికార్జునరెడ్డి

మిడుతూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డితో కలసి మండల కేంద్రమైన మిడుతూరుతో పాటు తలముడిపి, అలగనూరు, రోళ్లపాడు, జలకనూరు, చెరుకుచెర్ల, నాగలూటి, కడుమూరు, వీపనగండ్ల, తిమ్మాపురం, చౌట్కూరు, దేవనూరు, చింతలపల్లి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పోచా మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేసి.. వారి అభివృద్ధికి దోహదపడతానన్నారు. గ్రామాల్లో ఎన్నో ఎళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, పొలాలకు వెళ్లే రహదారుల సమస్యలు జగనన్న ప్రభుత్వంలోనే పరిష్కారమయ్యామన్నారు. ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి ఎంపీగా తనను , ఎమ్మెల్యేఅభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జలకనూరు గ్రామంలో మైనార్టీలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నామంటూ ఎంపీకి మద్దతు తెలిపారు.

చంద్రబాబును ప్రజలు ఎప్పటికీ నమ్మరు

టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో హామీలు నెరవేర్చని చంద్రబాబు నాయుడును ప్రజలు ఎప్పటికీ నమ్మరని డాక్టర్ మలికార్జునరెడ్డి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసేందుకు చంద్రబాబు కుయుక్తులు పడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణవేణి, పేరెడ్డి వెంకటరామిరెడ్డి, మదార్ సాహెబ్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగస్వామిరెడ్డి, ఎంపీటీసీలు నాగేశ్వరరెడ్డి, హరిసర్వోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బన్నూరు నాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రాజేష్, హిదాయత్, పేరెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, పుల్లారెడ్డి, ఆదిరెడ్డి జగదీశ్వరెడ్డి, కైపా వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేంద్ర రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా మేనిఫెస్టోతో ప్రజల్లో ఆనందం



శ్రీశైలంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశైలంటెంపుల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన ప్రజా మేనిఫెస్టోతో ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్ అన్నారు. శనివారం శ్రీశైలంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మల్లమ్మ తోట, పొన్నూరు సత్రం, పాతాళగంగ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు.ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వియ్యంకులు రాజేంద్రరెడ్డి దంపతులు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండి.రఫి, అనిల్‌కుమార్‌రెడ్డి, నవమ్మ, ప్రభావతి, విష్ణు పాల్గొన్నారు.